



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం | 19 మే 2025

# పార్టీ పదవుల్లో బీసీలకు పెద్దపీట

**మూడు మండలాలకు తెదేపా అధ్యక్షులుగా బీసీలే**

**అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం**

**ఎన్టీఆర్ మార్కును గుర్తుచేసిన డాక్టర్ లక్ష్మి**

**దర్శి చరిత్రలో బీసీలకు మూడు పార్టీ పదవులు ఇదే ప్రథమం**



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తుందని, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేస్తున్నారు. అదే పంథాలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, సాగర్ దంపతులు పయనిస్తున్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బీసీలను నియమించారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ నియోజకవర్గ పరిధిలోని మండల టిడిపి అధ్యక్షులను నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, సాగర్ దంపతులు కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు ఎన్నుకున్నారు. దరిశి, కురిచేడు, దొనకొండ మండలాలకు బీసీ సామాజిక చెందిన వారిని మండల టిడిపి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మండల కమిటీలను ఎన్నుకున్నారు. ప్రస్తుతం కాపు సామాజిక వర్గానికి చెందిన నారపుశెట్టి పిచ్చయ్య మున్సిపల్ చైర్మన్ గా పని ఉన్నారు. అదే విధంగా దరిశి ఏఎంసీ చైర్మన్‌గా దారం నాగవేణి సుబ్బారావును నియమిస్తూ ప్రతిపాదనలు పంపారు. నేడు జరిగిన మండల కమిటీ ఎన్నికల్లో దర్శి పట్టణానికి చెందిన పుల్లలచెరువు చిన్నా దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. దర్శి రూరల్, కురిచేడు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మారేళ్ళ వెంకటేశ్వర్లు, పిడతల నెమలియ్య, మోడీ ఆంజనేయులును ఎన్నుకున్నారు. తాళ్లూరు మండలం టిడిపి అధ్యక్షులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మేడగం వెంకటేశ్వర రెడ్డిని ఎన్నుకున్నారు. ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన కూరపాటి శ్రీనును ఎంపిక చేశారు. దర్శి నియోజకవర్గ చరిత్రలో మూడు మండలాల టిడిపి అధ్యక్షులుగా బీసీలను నియమించడం ఇదే ప్రథమం అని ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు పంథాలోనే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, సాగర్ దంపతులు పయనిస్తున్నారని కొనియాడుతున్నారు.




## ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

చీరాల, మేజర్‌న్యూస్: దేశం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెడుతూ శత్రువుల నుంచి దేశాన్ని రక్షిస్తున్న సైనికులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. పాకిస్తాన్‌పై అపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైనిక దళాలకు సంఘీభావంగా ఆదివారం చీరాలలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో కూటమి నాయకులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పురవీధుల్లో నియో జకవర్గ ప్రజలు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ముక్కో ణం పార్క్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి సైనిక దళాల సేవలను గుర్తు చేస్తూ పలు స్లోగన్లు పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కౌన్సి లర్లు, కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.




సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రాతిముఖ మండపానికి విరాళాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతిముఖమండపం నిర్మాణానికి దాతలు విరాళాలు విరివిగా అందించారు. పట్టణంలోని ధామవారిపాలెం కు చెందిన కోనేటి యలమంద, సుబ్బులు స్మారకార్థం కుమారుడు కోనేటి వెంకటేశ్వర్లు, కుమారి దంపతులు కోనేటి కళ్యాణ్, కళ్యాణి దంపతులు, వెంకటేశ్వర్లు మనవడు మనవరాలు కృతిక్,



నిషిత 3,69,999 రూపాయల విరాళం అందించారు. మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మానం మురళి మోహన్ దాసు, సరిత దంపతులు కుమారుడు కుమార్తె వినయ్, నందినీ 1,01,116 లు అందించారు. ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు స్వామివారి ప్రసాదాన్ని, శేష వస్త్రాన్ని దాతలకు అందించారు.

## వివాహ వేడుకలలో వరికూటి అశోక్‌బాబు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం మూల్పూరు గ్రామ వైసీపీ నాయకులు తాత సుబ్బారావు కుమారుడు పవన్-రేఖ ల వివాహ వేడుకకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వేమూరు మండల పరిధిలోని వెల్లబాడు గ్రామం వైఎస్ఆర్సీపీ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు అద్దేపల్లి మరియధాసు కుమార్తె చి.ల.షాలిని వివాహ కార్యక్రమంలో పాల్గొని షాలినిని ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి అశోక్ బాబు తో పాటుఅమృతలూరు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ జి.హేమచంద్ర శ్రీనివాసరావు,వేమూరు మండల ఎంపీపీ ఎల్లమాటి మోహన రావు,వెళ్ళబాడు గ్రామ సర్పంచ్ వెల్లబాటి బుల్లయ్య,మరియు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జయంత్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబుకు టంగుటూరు వెలుగు ఏపీఓ బొర్రా సుబ్బారావు ఆధ్వర్యంలోని వెలుగు సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి జయంత్ బాబుని ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసిలు నాటూరు వెంకట్రావు, కసుకుర్తి శ్రీను, ద్రాక్షాయణి, టీడీపీ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు తోకల భారతి, విఓఏలు పాల్గొన్నారు.

# నేడు మహాకుంభిషేకం, జీవధ్వజ పునఃప్రతిష్ఠ

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసన్నాంజనేయస్వామి రాతిముఖమండపం కుంభాభిషేకం, జీవధ్వజము పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం ఉదయం 10 గంటలకు జరుగుతాయని వేదపండితులు వంగల హరిశంకరావధాని అన్నారు. సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో సోమవారం నాటి కార్యక్రమాలను వారు వివరించారు. మహాకుంభాభిషేకం అనంతరం భక్తులకు 'అభయరక్ష కంకణాలను అందించనున్నారు. భయోత్పాతం, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు ఈ కంకణ ధారణ చేస్తే సకల సమస్యలు తీరుతాయని వెల్లడించారు. వేకువజామున ఐదు గంటల నుంచి గుండ్లకమ్మ నదీ జలాలను మహిళా



భక్తులు తీసుకొస్తారు. వీరితోపాటు మేనక గజవాహనం వెంట నడు స్తుంది. సుమారు ఏడు కి.మీ. పాదయాత్ర చేసిన తరువాత వారు శింగరకొండకు చేరుతారు. యాగశాలలో నిత్యఅనుష్టానము జరుగుతుంది. యాజ్ఞికులచే గణపతిపూజ, పుణ్యాహవాచనం తదితరు కార్యక్రమాలు నిర్వహిస్తారు. జీవధ్వజ మండపం ప్రతిష్టలో భాగంగా గర్తన్యాసము, బీజన్యాసము, నవపాషానం నవరత్నాలు, పాదరసం నిక్షేపిస్తారనీ తెలిపారు. పూర్ణాహు తి, యంత్రస్థాపన నిర్వహిస్తారు. జగద్గురు వులు, శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతీస్వామీజీ, ఋత్విక్లచే విమాన శిఖరం వద్ద మహా కుంభాభిషేకం జరుగు తుంది. యాగశాలలో పూర్ణాహుతి, మూల వరులకు ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకం జరుగుతుందన్నారు. మంత్రులచే మహాకుం భాభిషేకం శిలాఫలకం ఆవిష్కరణ గావిస్తారు. ఆలయం వెలుపల గల వేదిక వద్ద శృంగేరీ పీఠం ఉత్తరాధికారిచే అనుగ్రహభాషణం చేస్తారు.

## నేడు వేమూరులో మినీ మహానాడు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో నియోజకవర్గ తె లుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మినీ మహానాడు నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఈ నెల 27,28,29వ తేదీలలో జరిగే మహానాడు నేపథ్యంలో అందులో భాగంగా సోమవారం సాయంత్రం గం.4-00 లకు వేమూరు గ్రామంలోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద వేమూరు నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమం జరుగనున్నదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమూరు శాసనసభ్యులు ప్రియతమ నాయకులు నక్కా ఆనందబాబు మరియు బాపట్ల జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు తదితరులు హాజరవుతున్నారన్నారు. నియో జకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మినీ మహానాడు సభను విజయవంతం చేయాలని సాయిబాబా కోరారు. అదేవిధంగా భట్టిప్రోలు గ్రామంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ,సోమవారం సాయంత్రం గం 4-00 లకు భట్టిప్రోలులోని మన తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం వద్దకు వచ్చినచో అక్కడ నుండి కలసి బయలుదేరుట జరుగు తోందన్నారు. ఈవిషయం మన తోటి కార్యకర్తలు కూడా తెలియజేసి మినీ మహానాడుకు ఆహ్వానించవలసిందిగా కోరుచున్నానని సాయిబాబా పేర్కొన్నారు.



## డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డికి సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: జిల్లా డిసిఎంఎస్ చైర్మన్గా నియమితులైన శ్యామల కాశిరెడ్డిని టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పీసీపల్లి టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య చౌదరి, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ సన్మానించారు. ఆదివారం కనిగిరి టిడిపి కార్యాలయంలో గౌరవప్రదంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీను వాసులు, ఏనుగంటి నాగేంద్రబాబు, షేక్ రసూల్(కావేరి) తదితరులు పాల్గొన్నారు.

## పరువు తీస్తున్న కూటమి ప్రభుత్వం: వరికూటి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్రంలో జరుగుచున్న అరాచక పాలన వల్ల, దేశవ్యాప్తంగా రాష్ట్రం పరువు తీస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరి కూటి అశోక్ బాబు విమర్శించారు. ఆదివారం వేమూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో కక్ష దింపు చర్యల్లో భాగంగా ఐఏఎస్, ఐపీఎస్ లను అరెస్టులు చేస్తూ అధికారులకు భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారు అంటూ అధికారులను బెదిరిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దారుణ మన్నారు. రిటైర్డ్ అయిన ఉన్నత ఉద్యోగులను కూడా అరెస్టు చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన దేశంలో మరెక్కడ జరగటం లేదన్నారు. అధికారులు ఆయా ప్రభుత్వాల పాలనను ప్రజలకు అందిస్తారే తప్ప ఎవరికి వ్యక్తిగతంగా అనుకూలంగా ఉండరనేది అనుభవం కలిగిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు తెలియకపోవడం విచారకర మన్నారు. రాష్ట్రంలో రాజకీయ కక్షాదిం పులే కాక అధికారులపై కూడా చర్యలు ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐఏఎస్, ఐపీఎస్ లు రావడానికి కూడా ఇష్టపడటం లేదని అశోక్ బాబు గుర్తు చేశారు. ఇటువంటి దుర్మార్గ పాలన పట్ల దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న దని అశోక్ బాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముం దు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం రాజకీయ కక్షసాదింపు చర్యలే చేస్తుందని అశోక్ బాబు విమర్శించారు. ఇప్పటికే పదిమందికి పైగా ఐఏఎస్, ఐపీఎస్ లను అరెస్ట్ చేయడం, మరికొందరు ఐఏఎస్,ఐపీఎస్ లకు పోస్టింగులు ఇవ్వకుండా పక్కన పెట్టడం వంటి చర్యలను దేశ వ్యాప్తంగా గమనిస్తున్నారని,ఇటువంటి దుష్పరిణామాలు రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉంటాయని,ఇకనైనా ఇటువంటి అనైతిక చర్యలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అశోక్ బాబు హితవు పలికారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి



పామూరు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరిలో జరుగు మినీ మహానాడును విజయవంతం చేయాలని టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో కనిగిరి పట్టణంలోని మూలే బాలిరెడ్డి కళ్యాణ మండపంలో నేడు ఉదయం 9 గంటలకు మినీ మహానాడు జరుగుతుందన్నారు. టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ, కుటుంబ సాధికారక సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు వేములపాడు రోడ్డులో ఆదివారం ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు.



## జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని జీబ్ స్టాండ్ లో జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు జనసేన సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ సంధాని మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనసేన సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐదు లక్షలు ప్రమాద జీవిత బీమా సౌకర్యం తో పాటు ప్రమాద బీమా యాభై వేలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర కమిటీ మెంబర్ మాదాసు రమేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సెక్రటరీ రామిశెట్టి సునీల్ కుమార్, జనసేన సీనియర్ నాయకులు షేక్ సంధాని పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెను విజయవంతం చేయండి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గ్రామీణ హర్తల్ పేరుతో మే 20 తేదీన జరుగు సర్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్ఎస్‌పీ కాలనీలోని సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతంగం, కార్మికులు, ఉద్యోగులు అందరు కలసి పెద్దఎత్తున ఆందోళన చేయడానికి సిద్దమౌతున్నారన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర,జిల్లాల స్థాయిలో సమ్మె చేయడానికి తగిన ఏర్పాట్లు, సమావేశాలను జరుపుతున్నాయన్నారు. ఇప్పటికే కార్మికులు అనేక సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 కోడ్‌ల రూపంలో తయారు చేసి కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందు వలన రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని,వారిని ఆదుకొనేందుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. స్వామినాద్ కమిషన్ ఇచ్చిన నివేదికలను అమలు చేసేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పుల్లో కూరుకు పోయి ఆత్మహత్యల బారిన పడకుండా ఉండేందుకు ఒక్క పర్యాయం రైతుల అప్పులను రద్దు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం నియోజక వర్గ నాయకులు దేవేండ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి బాణాల రామయ్య, కో ఆప్షన్ సభ్యులు బేగం, తిరమలయ్య, యోగయ్య, మరికొందరు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో పిడుగుపడి గేదె మృతి

**- కొత్తపాలెం గ్రామంలో ఘటన**

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ పిడుగుపాటుకు గేద మృతి చెందిన ఘటన చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో జరిగింది. అందిన వివరాలు మేరకు శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో వర్షం దండిగా కొరవడంతో చీరాల మండలంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. ఈ నేపథ్యంలో చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో అక్కల సుబ్బారెడ్డి పశువుల కొష్టంపై పిడుగు పడటంతో సుమారు రూ. 1 లక్ష విలువ గల గేదె మృతి చెందింది. రోజులాగే ఉదయాన్నే లేచి మేత వేసి, పాలు కోసం గేదె వద్దకు వెళ్లడంతో మృతి చెంది పడిఉంది. ఇంటి బిడ్డగా చూసుకునే తమ గేదె కళ్ళ ముందు జీవత్సవంలా పడి ఉండటం చూసి అక్కల సుబ్బారెడ్డి దంపతులు బోరున విలిపించారు. సమాచారం అందుకున్న సచివాలయ శాఖ సిబ్బంది బాధితులను నుండి పలు వివరాలు సేకరించారు. గత వారం రోజుల క్రితం అదే కొత్తపాలెం పంచాయతీలో మరో గేద పిడుగుపాటుకు మృతిచెందగా ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య రూ. 1లక్ష ఆర్థిక సహాయంను పశువుల రైతుకు అందజేశారు. అయితే కుటుంబానికి పోషణగా ఉన్న గేదె మృతి చెందటంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## ఘనంగా ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : ఐలవరం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి హనుమ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయిు. తొలత దేవాలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో అందె మధు ఉమారమా దంపతులు విగ్నేశ్వర పూజ ప్రసన్నాంజనేయ స్వామి వారికి నాగవల్లి దళార్చన కార్యక్రమం నిర్వహించారు శ్రీ బాలగోపాల కోలాట సమాజం. మాతా కాన్వెంట్ భట్టిప్రోలు వారిచే కోలాట ప్రదర్శనతో నగర సంకీర్తనతో స్వామివారి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యే సాయంత్రం దీపాల సత్యనారాయణ గురువు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ భజన సంకీర్తనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో శ్రీమతి బూర్లె అరుణకుమారి ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు కార్యక్రమంలో వామనపల్లి వెంకట కోటేశ్వరరావు, జంజనం హేమశంకం ˇరావు, కొడాలి సుబ్రహ్మణ్యం, కాగితపు యానాదిరావు,కర్రా వెంకటేశ్వరరావు,పడమట వెంకటేశ్వరరావు,రామిశెట్టి సత్యమోహన్రావు,బట్టు వీరరాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు త్వరతగతిన న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. దర్శి లోని ఏపీటీఎఫ్ భవన్లో ఆదివారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శికార్యదర్శి వి తిరుపతిరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు దృష్టి సాటిస్తున్న నేపథ్యంలో బాధితులతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే సిఐడి తమ అసోసియేషన్ సహకారం, తోడ్పాటు కోరిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు నెలల లోపు అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిగా న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ హనుమారెడ్డి, దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, అసోసియేషన్ నాయకులు పి నరసయ్య, సిహెచ్ ప్రసాద్, సిహెచ్ వెంకటేశ్వర్లు, నాసరయ్య, ఏవి సుబ్బారావు, ఏ పూర్ణ, సిహెచ్ కొండయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య పేదలకు చీరలు, పంచెలు పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పేదలకు చీరలు, పంచెల పంపిణీ కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిగినది. అవోపా ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయటం జరిగింది. అదేవిధం గా దయాల్బాగ్ వారి సహకారంతో 10 మంది పురుషులకు పంచలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రెసిడెంట్ చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య పేదలకు సహాయం చేయడమే కాకుండా టెన్త్ క్లాసులో మెరిట్ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తు న్నామని తెలియజేశారు. అదేవిధంగా ఆర్యవైశ్యులకే కాకుండా సమాజంలో అందరికీ ఉపయోగపడే విధంగా మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ల సందర్భంగా ప్రతి సంవత్సరం 1000 మందికి పైగా భోజనం కార్యక్రమాలు, రథసప్త మి రోజు అల్పాహారం కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు, గాంధీ జయంతిని పురస్కరించుకుని మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు ఏర్పాటుచేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ట్రెజరర్ పెరుమళ్ళ కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్‌వి సుబ్బారావు, స్టేట్ నెంబర్ దేవిశెట్టి రామ శేఖర్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఈసీ నెంబర్లు నాగేశ్వ రరావు, కేశవరావు, లక్ష్మీనారాయణ, చలమ య్య, రామకృష్ణ, వెన్న వెంకట సుబ్బారావు మరి యు కోటేశ్వరరావులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గాంధీనగర్‌లో సిపిఐ శాఖ మహాసభలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సీపీఐ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సెంటర్లో వున్న సీపీఐ జండాను మన్నెం తిరుపతయ్య ఎగురవేశారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా గాంధీనగర్ శాఖలో జరిగిన శాఖ పనితీరును నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్, మండల కార్యదర్శి బాణాల రామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీలో మనమందరం సభ్యులు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కమ్యూనిస్టులే లేకపోతే ప్రజల జీవితాలు, మరి ముఖ్యంగా పేద ప్రజల జీవితాలు ప్రశ్నర్థకమే, నేటికీ కొన్ని జాతులవారికి ప్రభుత్వం ప్రజలకు ఏమిచే స్తుందో, వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం పొందుకోవాలో తెలియని జాతులు లేకపోలేదు అని వారన్నారు. కార్మికులకు, రైతుల పరిరక్షణ చట్టాలను నిర్వీర్యం చేయల నుకునే కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పికొట్టాలని అన్నారు. భవిష్యత్‌లో జరుగు మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. నూతంగా ఏర్పడిన కమిటీ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రామాలయం వెనుక బజారును సిమెంట్ రోడ్ నిర్మించాలని, మంచినీటి సమ స్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరించాలని కమిటీ తీర్మానించింది. నూతన కమిటీ కార్యదర్శి కురేటి అచ్చమ్మ, సహాయ కార్యదర్శి పోలుదాసు బులక్ష్మి, నర్జహన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు నరసింహులు, మన్నెం తిరపతయ్య, కురేటి వెంకటేశ్వర్లు, కొమ్ము చందమ్మ, రిబ్కమ్మ, పుచ్చకాయల రమణమ్మ, అద్దంకి యల్లమ్మ, సరోజినమ్మ, మాజీ కార్యదర్శి మన్నెం శివనారాయణ, మరికొందరు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పి.విజయలక్ష్మి, బాలరాజు యాదవ్ అమ్మవారినీ ప్రత్యేక లలంకరణ చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ కే.గురుబ్రహ్మం, ఆలయ రికార్డు అసిస్టెంట్ ప్రసాదు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 9.30 గంటల నుంచి కందుకూరు రోడ్డులో గల మూలే బాలిరెడ్డి ఫంక్షన్ హాలులో మినీ మహానాడు కార్యక్రమం జరుగును. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల శ్రేణులు, గ్రామ/వార్డు కమిటీ నాయకులు, ఇటీవల నియమించబడిన కెఎస్ఎస్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాల్మీకి నగర్‌లో నివాసముంటున్న ఆదిబోయిన జగదీష్ ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, జగదీష్ పందిల్లి పల్లె దగ్గర టోల్ ప్లాజాలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు పంచాయతీ మైలుచెర్ల గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు దొర తిరపతయ్య సోదరుని కుమారుడు రామలింగయ్య రేవతిల వివాహ వేడుకల్లో ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి,నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, మాజీ ఎంపీపీ టి.పి.అల్లూరయ్య, క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, సి.ఎస్.పురం సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు బొబ్బూరి రమేష్, అట్లూరి రామకృష్ణంరాజు, పావలి తిరుపతయ్య, దొర తిరపతయ్య, బత్తుల వెంకటాద్రి, సారే వెంకటసుబ్బయ్య, ఆర్.వెంకటేశ్వర్లు(ఆర్.వి.), బి.వెంకటరామయ్య పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.


## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ముత్యాల నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో యూత్ ఫోర్స్ అధ్వర్యంలో సియస్ పురం, పామూరు, సీతారామపురం మండలాలస్థాయి వేసవి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని అదేవిధంగా క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలను మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని వ్యక్తిగత పట్టుదల లేకుండా క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని తెలిపి టోర్నమెంట్ నిర్వహిస్తున్న యూత్ ఫోర్స్, సహకరిస్తున్న పెద్దలను అభినందిస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు సర్పంచ్ ముత్యాల నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, యస్.శివారెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, వాసు, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అందరం కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం

- చీరాల మినీ మహానాడులో ఎమ్మెల్యే కొండయ్య
- పార్టీ కోసం కష్టపడే వారందరికీ పదవులు
- కడప మహానాడును విజయవంతం చేయాలి




చీరాల, మేజర్‌న్యూస్: టిడిపి పాలనలో చీరాల నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని గతంలో మాదిరిగా గొడవలు, అల్లర్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు అందరూ వారి పనులు స్వేచ్ఛగా చేసుకుంటున్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని స్థానిక గోలిసదాశివరావు కల్యాణ మండపంలో నియోజవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం టిడిపి నియోజవర్గ అధికార ప్రతినిధి మద్దలూరి మహేంద్ర నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తని అధిష్టానం గుర్తిస్తుందని సందర్భాన్ని బట్టి వారికి ఆయా పదవులను కేటాయిస్తుందన్నారు. తాను కూడా గతంలో ఎన్నో సంవత్సరాలు పార్టీ కోసం పని చేస్తేనే నేటికీ ఫలితం దక్కింది అని ఆ విధంగా ప్రతి ఒక్కరు ఓపికతో పార్టీలో పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ప్రజాసేవలో పని చేసేటప్పుడు అనేక రూమర్లు వస్తుంటాయి అని తన పైకూడా అనేకం వచ్చాయని తప్పు చేస్తే కచ్చితంగా నిలదీయాలని అంతమాత్రాన రూమర్లకు అధైర్య పడకుండా వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్ళినప్పుడే సమాజంలో రాణించి ప్రజలకు సేవ చేయగలమని అన్నారు. నియోజకవర్గంలో టిడిపి తెగులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ నేపథ్యంలో టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతి ఏడాది మహానాడు కార్యక్రమాన్ని టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి సీఎం చంద్ర బాబు సారధ్యంలో రాష్ట్రంలో ఘనంగా నిర్వహించు కుంటున్నామని అదే తరహాలో ఈ ఏడాది కడపలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడును జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, టిడిపి సీనియర్ నాయకులు శిద్ధి బుజ్జేశ్వరరావు, గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, ఉల్లిపాయల సుబ్బయ్య, మామిడాల రాములు, మీంచాల సాంబశివరావు, మల్లెల లలిత, సల్లూరి సత్యానందం, దాసరి శారద, గోలి స్వాతి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న 300 మంది వైసిపి శ్రేణులు

### తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ






కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసిపి అరాచక పాలనను గుర్తుతెచ్చుకొని పార్టీ నాయకులు అసహ్యించుకుని తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు.. 2024 ఎన్నికల తర్వాత ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ లో చేరేందుకు చాలా మంది నాయకులు సిద్ధంగా ఉన్నారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ నాయకులు కర్లపాలెం మండలం కొత్త నందయపాలెం వైసీపీ గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ, అట్ల అయ్యప్ప రెడ్డి, ఉప సర్పంచ్ ఎట్రా వెంకట రెడ్డి, 200 మంది వైసిపి కార్యకర్తలు పార్టీలో చేరారు. ఆమేరకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు వారి కి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని గుర్తించి వైసీపీ నుంచి వచ్చే వారందరిని టీడీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తామన్నారు.కర్లపాలెం మండలం కొత్త నందయపాలెం వైసీపీ గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ, అట్ల అయ్యప్ప రెడ్డి,ఉప సర్పంచ్ ఎట్రా వెంకట రెడ్డి, వైసిపి కార్యకర్తలకు సంపూర్ణ సహకారం అందించి మండల అభివృద్ధికి అన్ని విదాల సహకరించడంతోపాటు వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం రాతి ముఖమండపం నిర్మాణం పూర్తి అయింది. సోమవారం ఉదయం 9:03 గంటలకు మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. దీంతో పాటు జీవధ్వజము ప్రతిష్ఠించనున్నారు. కర్నాటక రాష్ట్రం శృంగేరి పీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతీ స్వామీజీ నేతృత్వం వహించనున్నారు. రాష్ట్రమంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి హాజరు కానున్నారు. బాపట్ల తోపాటు ప్రకాశం, పల్నాడు, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి భక్తులు విరివిగా హాజరు కానున్నారు. తొలుత గుండ్లకమ్మ నది నుంచి సుమారు నాలుగు వేల మంది మహిళాభక్తులు కళశాలలో జలాలు నింపుకుని శోభాయాత్రగా అద్దంకి నుంచి శింగరకొండకు పాదయాత్ర చేరనున్నారు. శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా కర్నాటక రాష్ట్రం నుంచి తెప్పించిన మేనక గజవాహనం నిలవనుంది. జీవధ్వజ ప్రతిష్ఠ మహాకుంభాభిషేకం అనంతరం శృంగేరీ పీఠం ఉత్తరాధికారి ద్వారా అనుగ్రహ భాషణం చేయనున్నారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి...**

మహాకుంభాభిషేకానికి అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. తితిదే రూ. మూడు కోట్లు, రాష్ట్రప్రభుత్వం సర్వశ్రే యోనిధి రూ.రెం డుకోట్లు తోపాటు దాతల సహకారంతో మొత్తం రూ.6.83 కోట్ల అంచనాతో ఆలయాన్ని రాతితో నిర్మించారు. మూడు సంవత్సరాల పాటు నిర్మాణం పూర్తి అయిన తరువాత సోమవారం పునః ప్రారంభం కానుంది. రెండు రోజుల నుంచి వాతవరణంలో సంభవించిన మార్పులతో భక్తులు ఆందోళన చెందారు. గుండ్లకమ్మ నది నుంచి కళశశోభాయాత్ర ఏడు.కి.మీ. సాగాల్సి రావటంతో పలు ఆలోచనలు మొదలయ్యాయి. అయితే వాతావరణంలో తిరిగి మార్పులు రావటంతో అందరి అనుమానాలు తీరాయి. కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు, ఇతర సిబ్బంది ప్రత్యేక కృషి చేస్తున్నారు. క్యూలైన్లోని భక్తులకు మంచినీరు మజ్జిగ ప్యాకెట్లను అందించ నున్నారు. చుట్టుపక్కల గ్రామాలు, మండ లాలు, జిల్లాల నుంచి సుమారు లక్ష వరకు భక్తులు హాజరవుతారని పోలీసులు. భావిస్తు న్నారు. ఆలయ ప్రాంగణం లోపల స్థలం తక్కువగా ఉన్నందున జీవధ్వజ ఆవిష్కరణ సమయలో అతిథులుకు తప్ప ఇతరులకు అనుమతి లేదని సీఐ ఏ.సుబ్బరాజు వెల్లడించారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గ్రామీణ హక్తల్ పేరుతో మే 20 తేదీన జరుగు సర్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్ ఎస్ పీ కాలనీలోని సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతంగం, కార్మికులు, ఉద్యోగులు అందరు కలసి పెద్దఎత్తున ఆందోళన చేయడానికి సిద్దమౌతున్నారన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర,జిల్లాల స్థాయిలో సమ్మె చేయడానికి తగిన ఏర్పాట్లు,సమావేశాలను జరుపుతున్నాయన్నారు. ఇప్పటికే కార్మికులు అనేక సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 కోడ్ ల రూపంలో తయారు చేసి కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించే విదంగా ఉన్నాయన్నారు. 4 కోడ్ లు అమలైతే కార్మికులు జీవితాంతం ఒకరి దగ్గర పని చేసే పద్ధతి ఏర్పడుతుందని అన్నారు.కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను తీసుకొచ్చే పరిస్థితి దీని ద్వారా కార్మికులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. అందువలన వాటికి వ్యతిరేకంగా ఇవాళ అన్ని వర్గాల ప్రజలు సమ్మెకు సిద్దమౌతున్నారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా రైతంగం ఉద్యమ పోరాటాలు చేసి 3 నల్ల చట్టాలను వెనుకకు కొడితే, వాటిని రద్దు చేస్తామని చెప్పిన ప్రధాన మంత్రి వాటిని రద్దు చేయకుండా వాటిని తిరగతోడి మరో విధంగా వాటిని తయారు చేసి రైతుల పై రుద్దలని చూస్తున్నారని అయన అన్నారు. సహకార రంగాన్ని దుర్వినియోగం చేసేలా కొత్తచట్టాలను రూపాకల్పన చేస్తున్నారన్నారు.ఈ చట్టాలను ఎవరు తయారు చేస్తున్నారంటే, తమకు అనుకూలంగా కార్పొరేట్ సంస్థల అధినేతలు తమ ఆఫీసులలో కూర్చొని వాటిని తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందిస్తే, వారిని చట్టాలుగా రూపాకల్పనా చేయడానికి ప్రభుత్వం సిద్దమౌతుదాన్నారు. అందువలన వీటిని తిప్పికొట్టడానికి గ్రామీణప్రాంతల నుండి పెద్దఎత్తున రైతంగాన్ని, కార్మికులను కదిలించి సమ్మెకు సమయాత్తం అవుతున్నామన్నారు. 4కోడ్‌లను రద్దు చేయడమే సమ్మెలో మా ప్రధాన డిమాండ్ అన్నారు. ఇవాళ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందు వలన రైతుల ఆత్మహత్యలు పెరిగి పోయాయని, వారిని ఆదుకొనేందుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. స్వామి నాద్ కమిషన్ ఇచ్చిన నివేదికలను అమలు చేసేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యల బారిన పడకుండా ఉండేందుకు ఒక్క పర్యాయం రైతుల అప్పులను రద్దు చేయాలనీ అయన డిమాండ్ చేశారు.ఇవాళ కార్పొరేట్ సంస్థల అధినేతల 16.35 కోట్ల అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల యెడల పక్షపాత వైఖరిని ఎందుకు అవలంబిస్తుందని ప్రశ్నించారు.60సంవత్సరాలు దాటినా ప్రతి రైతుకు రూ.10వేల చొప్పున పెన్షన్ ను అమలు చేయాలని,సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ప్రతి కార్మికునికి కనీసం 26వేల వేతనాన్ని అమలు అయ్యేలా సమ్మెలో ప్రధాన డిమాండ్‌గా ఉందన్నారు. సీపీయం నియోజక వర్గ నాయకులు దేవేండ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి బాణాల రామయ్య,కో అప్సన్ సభ్యులు బేగం,తిరమలయ్య, యోగయ్య మరికొందరు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు నిఘా

### అసభ్యకర, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు: సిఐ ప్రభాకర్

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సోషల్ మీడియాలో అసభ్యకర, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని యర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ మాధవరెడ్డి హెచ్చరించారు. పుల్లలచెరువులో ఆయన విలేఖర్లతో మాటాడుతూ సోషల్ మీడియా పోస్టులపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. యువత సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా



ఉండాలని సూచిం చారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ తదితర సామజిక మాధ్య మాల్లో ఇతరులను కించప రిచేలా, రెచ్చగొట్టేలా, అవమానకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేలా ప్రోత్సహించడం, సహకరించడం, కుట్ర చేయడం వంటివి కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. వాట్సాప్ గ్రూప్‌లో అడ్మిన్లు కూడా జాగ్రత్త వహించాలని సూచిం చారు. యువత అనవరమైన చిక్కుల్లో పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ పరంగా,వ్యక్తిగతంగా ఒక వ్యక్తిని గాని,పార్టీని గానీ,వర్గాన్ని గానీ కించపరిచే విధంగా గాని నిందించే విధంగా ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఎవరికి వారు ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెట్టిన,చాటింగ్ చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.ఎవరైనా అభ్యంతరకర పోస్టులు పెడితే దానికి పూర్తి బాధ్యత వాట్సాప్ గ్రూపు అడ్మిన్ దే అని ఆయన అన్నారు.సామాజిక మాధ్యమాల్లో జాగ్రత వహించాలని వారు హెచ్చరించారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా మేడగం వెంకటేశ్వరరెడ్డి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం టిడిపి అధ్యక్షులుగా మేడగం వెంకటేశ్వర్ రెడ్డిని ఎన్ను కున్నారు. ఈసందర్భంగా మేడగం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల బాధ్యత అప్పగించిన దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత సాగర్ అలాగే మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్యకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. అలాగే మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మేడగం వెంకటేశ్వర్ రెడ్డికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత బిసి సెల్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పంగులూరు కాకతీయ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవం





పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు కాకతీయ ఫౌండేషన్ ద్వారా గ్రామం అభివృద్ధికి, సమాజ సేవకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్నామని డొనేషన్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పంగులూరు కాకతీయ ఫౌండేషన్ తొలి వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఫౌండేషన్ ప్రారంభించిన లక్ష్యాలను సమీక్షించు కుంటూ, పలు సేవా కార్యక్రమాలు, విద్యా సహాయాలు, సాంస్కృతిక కార్యకలాపాలు ఫౌండేషన్ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డొనేషన్ క్లబ్ చైర్మన్ పాడిబండ్ల వెంకటేశ్వర్లు, ఒంగోలు కమ్మ సంఘం సభ్యులు మండవ సుబ్బారావు, నంబూరి శ్రీరాములు, అంగలకుర్తి నరసింహం (ఎగ్జిక్యూటివ్ మెంబర్), కాకతీయ విద్యా ట్రస్ట్ నుంచి వెంకయ్య చౌదరి హాజరై సభను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీధర్, బాచిన శ్రీనివాసరావు (నడ్డోరి) పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించారు. బాచిన రత్నకుమరి,రాయిని రామారావు, పాడిబండ్ల శంకరరావు, వెంకయ్య చౌదరి, ప్రొఫెసర్ బి.వీరనారాయణలను ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రముఖులు రాయిని రామారావు, చిలుకూరి వీరరఘవయ్య, మేడ సుబ్బారావు, బాచిన చౌదరి బాబు, దొప్పలపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు టిడిపి దర్శి నియోజకవర్గ మినీ మహానాడు



దర్శి మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సోమవారం జరుగుతుందని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు పట్టణం, కురిచేడు రోడ్డులోని పి టి యస్ కల్యాణ మండపంలో దర్శి నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం సోమ వారం సాయంత్రం మూడు గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టూరిజం చైర్మన్ నూ కసాని బాలాజీ, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొంటారని తెలిపారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుండి తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దర్శి నియోజకవర్గ మినీ మహానాడును జయప్రదం చేయాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

# దొడ్డిచింతల్లో వైభవంగా బంగారమ్మ తిరునాళ్ళ



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల పంచాయతీలో బంగారమ్మ తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సానికొమ్మ బ్రహ్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవాతైనాఅది శ్యక్తి దేవత బంగారమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# గ్రామ కమిటీలు టిడిపి పార్టీకి పునాదులు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం గ్రామకమిటీలు పార్టీ అభివృద్ధికి మూలస్తంభాలు గట్టిపునాదులు అని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. తెలుగుదేశం అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా శని, ఆదివారం మండలంలోని పెదరాజు పాలెం, డిజిపేట గ్రామపంచాయతీల టిడిపి గ్రామకమిటీలను నియమించారు. ఈ సందర్భంగా పెదరాజు పాలెం గ్రామకమిటీ అధ్యక్షుడుగా దనేంకుల మాలకొండయ్య, ఉపాధ్యక్షుడుగా దర్శి ఆదినారాయణ,



ప్రధానకార్యదర్శిగా దనెంకుల నాగ సుభాష్, బూత్ కన్వీనర్లుగా అట్లూరి హేమలత, తెలగొర్లసుబ్బారాయు డు, ఇతర కమిటీ సభ్యులను అదే విధంగా డిజిపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడుగా షేక్ అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షుడుగా జి.తిరపతయ్య, ప్రధానకార్యదర్శిగా బండారు రాజు, బూత్ కన్వీనర్లుగా కువ్వారపు యేసురత్నం, షేక్ ఖలీం, గోదాసు జయరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం అభివృద్ధికి గ్రామ కమిటీలు కృషి చేయాలని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీవిజయాలు వచ్చేలా అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కమిటీ ప్రతినిధులు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి. మాలకొండయ్య, పావలి తిరపతయ్య(పెద్దాయన), గోదాసు జయరాములు, సివిస్ పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, జె.లక్ష్మీదేవి, నన్నసాని మహాలక్ష్మయ్య, అట్లూరి రామ కృష్ణంరాజు, అన్నెబొయిన తిరపతయ్య, రేనాటివెంకటే శ్వర్లు(ఆర్.వి), బత్తుల వెంకటాద్రి, నన్నసాని వరలక్ష్మయ్య, కువ్వారపు యాకోబు, పి.తిరపతయ్య, బండారు వెంకటరామయ్య,ఉటుకురి ప్రసాద్, ఉర్లగంటి శ్రీనివాసులు, వెంకటకొండ య్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జయంత్‌బాబు జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లం జయంత్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఆదివారం జయంత్ కార్యాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకొని పుట్టినరోజు కేక్ కట్ చేసి జయంత్ బాబుకు తినిపించారు. అనంతరం జయంతి బాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛిమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో జయంత్ బాబు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. అనంతరం జయంత్ బాబు మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 18 గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కనుల పండువగా ప్రసన్నాంజనేయస్వామి విమానశిఖర కళశ ప్రతిష్ఠ




అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం విమానశిఖర కళశ ప్రతిష్ఠ ఆదివారం ఉదయం జరిగింది. ఆలయ సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు, రాతిముఖమండపం ప్రధానదాతలు కోట శ్రీనివాసకుమార్, నలమలుపు విజయభాస్కరరెడ్డి, గుంజి కృష్ణారావు, కాట్రగడ్డ అనిల్ కుమార్, మేదరమెట్ల శంకరారెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణల నడుమ కశళ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. కర్నాటక నుంచి తెప్పించిన మేనక గజవాహనంను అందంగా అలంకరించి కళశ ప్రతిష్ఠా సమయంలో ఆలయ ప్రాంగణంలో ఉంచారు. ద్వారకా తిరుమల వేదపండితులు, శింగరకొండ వేదపండితులు వంగల హరిశంకరావధాని పర్యవేక్షణలో ప్రధానార్చకులు కోట లక్ష్మినారాయణ, అర్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, అన్నవరపు సత్యనారాయణ, చదలవాడ చంద్రశేఖర్, కోట గిరిధర్ కిషోర్, వేలమూరి శ్రీరామ్మూర్తి తోపాటు 70 మంది వరకు ఋత్విక్లు మంత్రోచ్చారణ గావించారు. అనంతరం అంతరాలయం వద్ద ప్రసన్నాంజనేయస్వామి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం జరిగింది.

## నాటక కళాబృందం ఎయిడ్స్‌పై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ప్రకాశం వారు కళాజాతర బృందాలను ప్రారంభించడం జరిగింది. స్థానిక హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సొసైటీ (పి.యు) ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర కళా నాటక బృందంచే ప్రసాద్ బాబు కళాజాత బృందం స్థానిక దోర్నాల నటరాజ్ సెంటర్‌లో వీధి నాటకము, అనేక కళారూపాలు ఆట పాటలు ప్రదర్శించి హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి, సుఖా వ్యాధులు ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమమలో స్థానిక హాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రివెన్షన్ యూనిట్ ఎన్జీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఆనంద్ బెంజిమెన్, ప్రకాశం జిల్లా సిపిఎం పి.కిరణ్, సంస్థ ప్రతినిధులు పి . తిరుమలయ్య, పి రేణుకా దేవి, సిడి4 శ్రావణి, కే.రాణి, భవాని, కళాజాత బృందం వారు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం మరియు గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ముందుగా దేవస్థానం యాగశాల నందు హెూమపూజలు నిర్వహించి అనంతరం నిర్ణీత శుభముహూర్తంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా విగ్రహప్రతిష్ఠ, కళశ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా దేవస్థానం నందు ప్రతిష్ఠించిన వేంకటేశ్వరస్వామి విగ్రహానికి అదేవిధంగా ఉత్సవమూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు స్వామివార్లకు వేదపండితుల మంత్రోచ్ఛరణాలమధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు, సర్పంచ్ బొట్లా చిరంజీవి అధ్వర్యంలో వేదపండితులు ప్రముఖులను స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త మూడికొండయ్య యాదవ్, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, నన్నసాని వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ




అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో తిరంగా ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు బొమ్మ మీదుగా అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆదివారం సాయంత్రం ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమనకు నందమూరి కళా పరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించడమైనది . తిరంగా ర్యాలీ ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని, ప్రజలను నష్టపరిచిన, అవమాన పరచిన ఉగ్రవాదులకు సరైన గుణపాఠం ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఉగ్రవాదానికి ఇదే జవాబు ఇస్తుందని అన్నారు. నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ.. ఉగ్రవాదానికి ఊతమిచ్చే పాకిస్తాన్ లాంటి దేశాలకు, ఏ దేశానికైనా ఇదే జవాబు అని ఉగ్రవాదులను భూస్థాపితం చేయటమే భారతదేశ లక్ష్యం అనీ అన్నారు. కార్యక్రమంలో అమరులైన మురళి నాయక్ కు ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది. చిన్ని శ్రీనివాసరావు వడ్డవల్లి పూర్ణచంద్రరావు కాకాని అశోక్, పచ్చల వాసు గోవాడ శ్రీకాంత్ చేబ్రోలు సుబ్బయ్య, కరిముల్లా శేఖర్, బిజెపి నాయకులు పర్చూరి శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమందరావ, విరాట్, మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, జనసేన కార్యకర్తలు గోరంట్ల సాయి, బత్తుల చందు ,ఆటో యూనియన్ చక్రవర్తి, శ్రీను, పాల్గొని తిరంగా ర్యాలీని జయప్రదం చేశారు.



## గ్రంథాలయానికి కుర్చీలు బహుకరణ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ గ్రంథాలయాలకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రంథపాలకురాలు డి.ధనమ్మ పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా దాతలను సంప్రదిస్తున్నట్లు ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త గుంటూరు బాబు వరప్రసాద్ గ్రంధాలయానికి నాలుగు కుర్చీలు ఇస్తున్నట్లుగా తెలిపినట్లు ఆమె తెలిపారు. చీరాలలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, పుస్తక ప్రేమికులు గ్రంథాలయాలకు ఫర్నిచర్ రూపంలో సహకారం అభ్యర్థిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21న చీరాలలోని శాఖా గ్రంధాలయంలో జీవవైవిధ్య పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుందని తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రంధాలయాలకు పంపి ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో నిందితులు అరెస్టు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: అసైన్డ్ భూములను మోసపూరితంగా ఇతరులకు విక్రయించిన కేసులో ముద్దాయిలను ఆదివారం అదుపులోకి తీసుకొని వారిని కోర్టుకి తరలించినట్లు ఎస్సై వి.మహేష్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోనీ ఐనముక్కల ఇలాకాలోని 73 ఎకరాల ఫ్రీ హెూల్డ్ భూమిని ఇతరులకు మోసపూరితంగా విక్రయించిన నేపథ్యంలో ప్రకాశంజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ నిర్వహించిన తహసిల్దార్ కిన్నెర శాంతి దీనికి సంబంధించిన నివేదికలతో పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు చేపట్టిన ఎస్సై వి.మహేష్. పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అంకన్న, అనే వ్యక్తులతో పాటు ఈ కేసులో భూముల రిజిస్ట్రేషన్లకు సహకరించిన వీరభద్రపురం, చందవరం, గొల్లవిడిపి, ఎర్రగొండపాలెం, తదితర గ్రామాలకు చెందిన 14 మంది నిందితులను ఆదివారం అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించారు. గతంలో ఇవే భూమిని దుర్గికి చెందిన ఓ వ్యక్తికి అమ్మకానికి అమ్మకానికి పెట్టగా అతను ఫ్రీ హెూల్డ్ భూములను కొనడానికి నిరాకరించాడు. ఈ నేపథ్యంలో పామూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులకు 70 లక్షల రూపాయలతో నిందితులు ఈ భూమిని అమ్మినట్లు ఎస్ఐ వి.మహేష్ తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమంగా భూమికి చెందిన వ్యక్తులతో కాకుండా ఇతర వ్యక్తులకు సంబంధించిన ఆధార్ కార్డులతో సమాచారం అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడినట్లు తెలిపారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూల విరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. వేసవి సెలవులు పెండ్లిముహుర్తాల సందర్భంగా దేవస్థానంనకు భక్తులు తండోపతండాలుగా తరలిరాగా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థని గాడిలో పెట్టేందుకు సహకరిద్దాం

**- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం-**



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: గత 5 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో అస్తవ్యస్తం అయిన విద్యా వ్యవస్థని గాడిలో పెడుతూ ప్రతి పంచాయితీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఇస్తూ 59 లోపు 4 పోస్టులతో 60 మంది పిల్లలు ఉంటే 5 పోస్ట్ ఇస్తూ నాణ్యమైన విద్యకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం మోడల్ స్కూల్ వ్యవస్థకి స్వాగతం తెలిపింది. హైస్కూల్స్ నుంచి 3,4,5 తరగతులని వెనక్కి తీసుకొచ్చే క్రమంలో హైస్కూల్‌లో మిగులుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్‌ల సేవలను ప్రాథమిక పాఠశాలలో పిఎస్‌హెచ్‌ఎం పేరుతో స్వాగతించాలి. ఎస్ఏలలో విల్లింగ్ ఇచ్చిన అందరికి పి.ఎస్.హెచ్.ఎం.గా రావడానికి అవకాశం ఇవ్వాలని రాబోయే సంవత్సరం కల్లా మిగులు టీచర్స్ రిటైర్మెంట్స్ వలన ఏర్పడ్డ ఖాళీలలో సరిపోతారని అభిప్రాయపడింది. గత ప్రభుత్వం నిర్భంధంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని, ప్రాథమిక స్థాయిలో సమాంతరంగా తెలుగు మీడియం పెట్టాలని విజ్ఞప్తి చేసింది. ఒక్క పాఠశాలని మూసి వేయకుండా గత ప్రభుత్వం లోలా పోస్టులు రద్దు చేయకుండా మెరుగైన వ్యవస్థ కోసం విద్యా శాఖ కృషి చేస్తుందని మార్కాపురం, కనిగిరి డివిజన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెహమాన్, మండ్ల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలలో తగినంత పిల్లలు పెరిగేలా చూసుకుంటే తప్ప ప్రభుత్వ పాఠశాలలలో నియామకాలు ఉండవని ఆ దిశగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలి, కొనసాగుతున్న ప్రాథమికోన్నత పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను బట్టి స్కూల్ అసిస్టెంట్‌లను కేటాయించారు, అంతే కానీ తగినంత పిల్లలు లేకుండా ఉపాధ్యాయులను పెద్ద సంఖ్యలో కేటాయించాలని కోరడం సమంజసం కాదని అన్నారు.

## నేడు కొప్పరం రానున్న విధుశేఖరభారతి మహాస్వామి




సంతమాగులూరు మేజర్‌న్యూస్: శృంగేరి దక్షిణామయాయ పీఠాధిపతి జగద్గురు శృంగేరి విధుశేఖర భారతి తీర్థ మహాస్వామి వారు నేడు కొప్పరం నానున్నట్లు కొప్పర్రం కృష్ణ సిద్ధాంతి తెలిపారు కొప్పరం గ్రామానికి చెందిన చింతలపాటి వీరనీలకంత కుటుంబయ శాస్త్రి వారి శత జయంతి ఉత్సవాలలో పాల్గొన నున్నట్లు కీర్తిశేషులు కుటుంబయ్య శాస్త్రి రచించిన ఏడు గ్రంథాలను ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు పాద ధూళి పూజ అనుగ్రహ భాష్యం చెప్పనున్నట్లు వారు తెలిపారు.

## వివాహ వేడుకలో కృష్ణకిషోర్‌రెడ్డి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ 3వ లైన్‌లో పగడాల శ్రీనివాసులు కుమారుడు చి.సాయి కిషోర్, హిమబిందులకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య పేదలకు చీరలు, పంచెలు పంపిణీ



మార్కాపురం,మేజర్ న్యూస్. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పేదలకు చీరలు మరియు పంచెల పంపిణీ కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు జరిగినది. అవోపా ఆధ్వర్యంలో 100మంది మహిళలకు చీరలు పంపిణీ చేయటం జరిగింది. అదేవిధంగా దయాల్బాగ్ వారి సహకారంతో 10మంది పురుషులకు పంచలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రెసిడెంట్ చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య పేదలకు సహాయం చేయడమే కాకుండా టెన్త్ క్లాసులో మెరిట్ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఆర్యవైశ్యులకే కాకుండా సమాజంలో అందరికీ ఉపయోగపడే విధంగా మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం 1000 మందికి పైగా భోజనం కార్యక్రమాలు, రథసప్తమి రోజు అల్పాహారం కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు మరియు గాంధీ జయంతిని పురస్కరించుకుని మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు ఏర్పాటుచేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెరుమళ్ళ కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ వి సుబ్బారావు, స్టేట్ నెంబర్ దేవి శెట్టి రామ శేఖర్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు ఈసీ నెంబర్లు నాగేశ్వరరావు, కేశవరావు, లక్ష్మీనారాయణ, చలమయ్య, రామకృష్ణ, వెన్న వెంకట సుబ్బారావు, కోటేశ్వరరావు లు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తంబళ్లపల్లె పంచాయతీ, గుమ్ముళ్లపల్లె గ్రామంలో శిరుమాని నడిపి వెంకటయ్య కుమారుడు చి.శ్రీకాంత్, త్రివేణిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, చేరెడ్డి జయరామిరెడ్డి, గుండ్రెడ్డి రమణయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై కళాబృందం అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి అంటువ్యాధి కాదని డ్యాప్కు లీడ్ ఎన్జీవో మదర్ ల్యాండ్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ మద్దిరాల వెంకట్రావు పేర్కొన్నారు. టంగుటూరులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జయరావు కళాబృందం హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అందులో భాగంగానే అపరిచితులతో శృంగారం చేయడం తప్పని తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలో శృంగారం చేసే సమయంలో సరైన పద్ధతిలో కండోమ్ వాడాలని తెలిపారు. హెచ్ఐవి సోకినవారిపట్ల ప్రతి ఒక్కరూ ఆదరణ కలిగి ఉండాలని వారిని సూటి పోటీ మాటలతో హింసించి హేళన చేయకూడదని తెలిపారు. ఎవరికైనా హెచ్ఐవి సోకిందని అనుమానం ఉంటే 1097కి టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోదరుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన నులక లక్ష్మీదేవి కుమారుడు చి.సుదర్శన్ రెడ్డి, వీణలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ముండ్లమూరు టిడిపి అధ్యక్షులుగా కూరపాటి

ముండ్లమూరు మేజర్‌న్యూస్:మండల టిడిపి తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా కూరపాటి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రెండోసారి మండల పార్టీ అధ్యక్షులుగా కూరపాటి శ్రీను నియమితులయ్యారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుల్ని పలు గ్రామాల చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రెండోసారి మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి యువ నాయకులు లలిత్ సాగర్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ కడియాల రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.







# చెరుకూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కంటి వైద్య శిబిరానికి బారీగా తరలివచ్చిన ప్రజలు**

**ఎన్టీఆర్, ఏలూరి నాగేశ్వరరావు విగ్రహాలకు పూలమాల**

**పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ కంటి వైద్య ప్రదాత ఏలూరి**

**నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి**

**రాజకీయాలకతీతంగా వైద్య సేవలు అందిస్తున్న దాత**

**సభలో పలువురు వక్తలు కంటి బాధితులు**

పర్చూరు, మేజర్‌న్యూస్: సామాన్య మధ్యతరగతి కుటుంబం అనేక ఏళ్లుగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాజకీయాలకతీతంగా వైద్య శిబిరాలు మోకాళ్ళ ఆపరేషన్లు కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కొంతమంది నాయకులు ఎన్నికల వరకే రాజకీయాలు కోసం ఆర్భాటంగా వైద్య శిబిరాలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంటారు. కానీ ఎమ్మెల్యే ఏలూరి ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ...ఎక్కడ రాజకీయాలు లేకుండా నిరంతరం కొనసాగిస్తూ ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యానికి... తీసుకువచ్చి రూపాయి ఖర్చు లేకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ప్రదాతగా ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారని ఆయనకు మా ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని క్యాంపుకు వచ్చిన పలువురు కంటి బాధితులు ఎమ్మెల్యే ఏలూరిని ఆశీర్వదించి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో చెరుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరానికి పర్చూరు మండలం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో విశేష స్పందన లభించింది. తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఏలూరి నాగేశ్వర రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజా గుండెల్లో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడంలో ఎమ్మెల్యే ఏలూరికి ఎవరు సాటిరారని పేర్కొన్నారు. వ్యవసాయ ఆదారితమైన పర్చూరు నియోజకవర్గంలో పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్య భద్రత నిస్తూ ప్రతినిత్యం అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు మంచి ఆరోగ్యం ఉండాలని తలంపుతో కార్పొరేట్ ఆసుపత్రులను అనుసంధానం చేస్తూ ప్రతి నెల వైద్య సేవలు నిర్వహించడం, ఆరోగ్యశ్రీ ద్వారా, సీఎంఆర్ ద్వారా ప్రతినిత్యం ప్రజల బాగోగులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులతో ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ ప్రజా నాయకుడిగా నిలిచారన్నారు. ప్రచార ఆర్భాటం లేకుండా నిరంతరం సేవ చేయడం ఏలూరి నైజం అన్నారు. తన నియోజకవర్గంలో లక్ష మందికి తన వంతు బాధ్యతగా కంటిచూపు అందించాలని గొప్ప సంకల్పంతో ఎమ్మెల్యే ఏలూరి ముందుకు రావడం అందరికీ గర్వకారణం అన్నారు. రాజకీయాలకతీతంగా సమాజ సేవకు నిరంతరం పరితపించే వ్యక్తి ఏలూరి అని కొనియాడారు.

**విశేష స్పందన...**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 8 గంటలకే ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపుకు హాజరయ్యారు. క్యాంపుకు హాజరయ్యే వారికోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక షామియానాలు ఏర్పాటు చేశారు. మహిళలకు పురుషులకు వేరువేరుగా వైద్య పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం వద్ద రెండు ఓపి కేంద్రాలను ఏర్పాటు చేసి, క్యాంపుకు వచ్చిన వారికి బీపీ షుగర్ రక్తపరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు 553 మంది హాజరు కాగా వారిలో 158 మందికి చికిత్సలు నిర్వహించేలా వైద్యులు రిఫర్ చేశారు. మజ్జిగ మంచినీళ్లు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు క్యాంపు అనంతరం భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, కారుమంచి కృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జమాలుద్దీన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలేటి కోటేశ్వరరావు, రామకృష్ణ నాయకులు మానం హరిబాబు, మక్కెన శేఖర్ బాబు, సాంబయ్య, ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, అప్పలనే నరేంద్ర, నాగరాజు, శంకర్రావు, ఆదినారాయణ, వెంకటసుబ్బయ్య, దాస్, భుట్టో, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**: డాక్టర్ లలిత్‌సాగర్ :**



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ కడియాల లలిత్సాగర్ కోరారు. మండల టిడిపి నూతన కమిటీని ఆదివారం దర్శి లో ఎన్నుకున్నారు. మండల టిడిపి అధ్యక్షులుగా కూరపాటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ కార్యకర్తల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ పార్టీ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని వాటిపై అధికారులతో చర్చించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతులు

సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 17వ రోజు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కరరెడ్డి తెలిపారు ఉపాధ్యాయులు అయినాల శ్రీనివాసరావు గ్రంథాలయాల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





# శింగరకొండకు చేరిన శృంగేరీ పీఠం ఉత్తరాధికారి

**దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆలయం - ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు**

**ఏర్పాట్లను పరిశీలించిన చీరాల డీఎస్పీ ఎండి మొయిన్**



అద్దంకి మేజర్ న్యూస్: శింగరకొండ క్షేత్రానికి శృంగేరీ పీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతీ స్వామీజీ చేరుకున్నారు. ఆదివారం రాత్రి క్షేత్రానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. లక్ష్మీనరసింహస్వామి ఆర్చిగేటు వరకు ఎదురెల్లి గజవాహనంతో స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలోని ప్రసన్నాంజనేయస్వామికి పూజలు చేసిన అనంతరం యువకవి డీవీఎం సత్యనారాయణ స్వాగత అభినందన పత్రాన్ని చదివి వినిపించారు. ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలంకరణతో వెలుగొందింది. నాలుగు రాజగోపురాలకు విద్యుద్దీపాలు అలంకరించడంతో పగటి వాతావరణం నెలకొంది. వేదిక వద్ద శాస్త్రీన నృత్యం ప్రదర్శించారు. ప్రేక్షకులు భారీగా హాజరై తిలకించారు. ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను చీరాల డీఎస్పీ ఎం.డి.మొయిన్ పరిశీలించారు. 300 మంది సిబ్బంది ఈ కార్యక్రమానికి బందోబస్తుగా నియమించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టబందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.